www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 166 | శనివారం | 12, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్

- ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి..
- ఎన్‌హెచ్‌ల భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి..
- ఆర్ఆర్ఆర్,ఎన్‌హెచ్‌లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య): రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం... ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరి గిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్–విజయవాడగ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు.

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్ఏఐ) పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరాతీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు.

పంట కాలం దాదాపు పూర్తవుతున్నందున ఆ వెంటనే రైతులతో మాట్లాడి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు.

ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు.. ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ముఖ్య ఇంజినీర్లు తిరుమల, జయభారతి తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలకు విరుద్ధంగా తెలంగాణలో పాలన

- ఫీజు రీఇంబర్స్‌మెంట్ లేక రోడ్డున పడ్డ విద్యార్థులు
- పూలేకు పూలదండ కాదు.. ఆయన ఆశయాలు అమలు చేయండి
- కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య): "మహాత్ములకు నివాళులు అర్పించడమంటే వారి జయంతి, వర్ధంతిలను ఘనంగా నిర్వహించుకోవడమే కాదు. వారి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడమనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తుంచు కోవాలి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలె జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేంద్ర మంత్రితోపాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, కోశాధికారి శాంతకుమార్, అధికార ప్రతినిధి జె.సంగప్ప పూలె చిత్రపటానికి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.. అణచివేత పై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.... బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతిరావు పూలె. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహ నీయుడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ను అభిమానించే జ్యోతిరావు పూలె కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారు. ఆరోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారు."దీనబంధు" అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి,



పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు జ్యోతిబా పూలె. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలెను గురువుగా ప్రకటించుకున్నారంటే, ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుంది.సతీమణి సావిత్రీబాయి పూలెతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఆనాడే ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలె. స్వాతంత్ర్యంరాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు చేసిన కృషి చిరస్మరణీయం. మన దురదృష్టమేమిటంటే...జ్యోతిరావు పూలే ఆశయాలకు విరుద్ధంగా తెలంగాణలో పాలన సాగుతోంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉంటే నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని రాష్ట్రాన్ని నిండా అప్పుల్లో ముంచారు. ప్రజలు బిచ్చమెత్తుకునే దుస్థితికి తీసుకొచ్చారు.

స్వాతంత్ర్యానికి పూర్వమే పూలే మహానుభావుడు అక్షర వెలుగులు నింపితే... కానీ మన తెలంగాణలో అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పాలనలో విద్యా రంగాన్ని పూర్తిగా వెనక్కు నెట్టేశారు. ఇయాళ తెలంగాణలో నూటికి 34 మంది ఇంకా చదువుకు నోచుకోని వాళ్లున్నారు. ఇగ మహిళల సంగతి చెప్పనక్కర్లేదు. నూటికి 40 మందికిపైగా చదువుకు దూరంగా ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

దళిత, బడుగు బలహీనర్గాల పేదలకు విద్య, వైద్యం అందకుండా పోయే పరిస్థితి దాపురించింది. ఏళ్ల తరబడి ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమైతున్నారు. పాలకుల నిర్లక్ష్యం మూలంగా వేలాది కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో అటు విద్యార్థులు చదువుకు దూరమయ్యారు.

ప్రైవేటు కాలేజీలు మూసివేసుకునే దౌర్భాగ్య స్థితి ఏర్పడినా పట్టించుకోని దౌర్భాగ్య పాలన కొనసాగుతోంది. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే చదువుకునే ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయల భరోసా కార్డు ఇస్తామని, ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ వాటిని గాలికొదిలేసింది. 6 గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను నట్టేట ముంచింది.

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించి విద్యార్థుల ఉన్నత చదువులకు ఢోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. వంద శాతం అక్షరాస్యత దిశగా క్రుషి చేయాలి. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.

## కేటీఆర్.. బాంబు పేలుస్తనంటివే ఏదీ?

- ఉల్లిగడ్డ బాంబు కూడా పేలలేదే..
- ఆ ఎంపి పేరు చెబుతానంటివి కదా?
- కేటీఆర్ హెచ్‌సియు భూముల గడువుపై కాంగ్రెస్ ఎంపి చామల వ్యంగ్యాస్త్రం

హైదరాబాద్, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య): కేటీఆర్ హైడ్రోజన్ బాంబు వేస్తే దాని వల్ల ఎన్ని ప్రాణాలు పోతాయో, దేశం ఎంత అల్లకల్లోలమవుతుందోనని ఆందోళన చెందామని, చివరకు ఉల్లిగడ్డ బాంబు కూడా వేయలేకపోయారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ ఎద్దేవా చేశారు. ఎవరో ఒక ఎంపీ ఈ భూముల వ్యవహారం వెనుక ఉన్నాడని చెప్పిన కేటీఆర్, ఆ ఎంపీ పేరు మాత్రం చెప్పడం లేదని విమర్శించారు.



కంచ గచ్చిబౌలి భూముల కుంభకోణాన్ని 48 గంటల్లో బయటపెడతానని సవాల్ చేసిన కేటీఆర్, ఇప్పటి వరకు చేసిందేమీ లేదని అన్నారు. హెచ్‌సీయూ భూముల వ్యవహారం వెనుక రూ. 10 వేల కోట్ల కుంభకోణం ఉందని ఆరోపణలు చేసిన కేటీఆర్‌పై చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. బిల్లీరావుతో కలిసి ఈ భూములను కేటీఆర్ కాజేయాలనుకున్నారని ఆరోపించారు.





నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.సీఎంతో పాటు స్థలపరిశీలనకు హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు

## బీసీలపై ప్రేమ ఉంటే బీసీ సీఎంను చేయండి

- కాంగ్రెస్ డీఎన్ఏలో బీసీ వ్యతిరేకత
- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల కొంగజపం
- భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీ నెహ్రూ కాలం నుంచి రాహుల్ గాంధీ వరకు వారి డీఎన్ఏలో బీసీ వ్యతిరేక పార్టీగానే మిగిలింది. బీసీ వ్యతిరేకత వల్ల కాంగ్రెస్ పార్టీ దేశం మొత్తంలో తుడుచుకు పెట్టుకుపోయింది. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల పట్ల కొంగజపం చేస్తున్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీలపై చేస్తున్న ద్వంద్వ విధానాలను ప్రశ్నిస్తున్నాం. మహాత్మా పూలే, సావిత్రీబాయి పూలే పేరిట ప్రమాణం చేసి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైంది. రాష్ట్రంలోని బీసీ జనాభా 52 శాతం ఉండగా, దాన్ని కేవలం 46 శాతంగా చూపించి చట్టబద్ధంగా తక్కువ చూపేందుకు కుట్ర చేశారని అనుమానం కలుగుతుంది. బీసీ గణన వివరాలను ఇప్పటి వరకు అధికారికంగా ఎందుకు విడుదల చేయలేదు? కాంగ్రెస్ పార్టీకి నిజమైన నిబద్ధత ఉంటే, గ్రామాల వారీగా కులగణన వివరాలను అధికారికంగా ప్రకటించాలి. తొలి అసెంబ్లీ సమావేశంలో బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ దానికి కార్యరూపం ఇవ్వలేదు. ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించినా, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. బీసీ వ్యక్తిని ప్రధానమంత్రి చేసిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది. బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేసి, ఆ తర్వాతే బీసీ సంక్షే మంపై మాట్లాడాలని రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్నాం. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

## హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే నినాదాలు చేయరాదు.
- సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు, తప్పుడు ప్రచారాలను చేస్తే కఠిన చర్యలు తప్పవు.
- జిల్లా పరిదిలో డీజేలకు అనుమతి లేదు.
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య): హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హనుమాన్ శోభాయాత్రలో ప్రజలకు ఎలాంటి ట్రాపిక్ ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా, సమయ పాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే విధంగా నినాదాలు



చేయరాదని మత సామరస్యంతో సోదర భావంతో ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు,తప్పుడు ప్రచారాలను పోస్టు చేస్తూ వివాదాలకు దారి తీసే విధంగా పోస్టు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి తప్పుడు ప్రచారాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హనుమాన్ శోభాయాత్ర నిర్వహులు బాధ్యతగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ పోలీసు వారి సూచనలూ పాటిస్తూ సహకరించగలరని అన్నారు.

### డీజేలకు అనుమతి లేదు

నల్గొండ జిల్లా పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డిజేలతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం విధించడం జరిగిందని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం మరియు మానసి ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించ రాదని అన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## సహాయకుని పొదుపు పెంపునకు జీవో జారీ

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్11(వార్త వేదిక సూర్య):** త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా సహాయకుని పొదుపు వాటాను రూ. 600 లను 800 రూపాయలుగా యధావిధిగా పెంచుతూ రాష్ట్ర చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జీవో జారీ చేశారని పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో



మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమ్మర్తపు మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తడక రమేష్, అఖిలభారత పద్మశాలి సంఘం జనరల్ సెక్రెటరీ గడ్డం జగన్నాథం, అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్చార్జ్ అవ్వారి భాస్కర్ ఆధ్వర్యంలో చేనేత నాయకులు రాష్ట్రమంత్రికి చేనేత సమస్యలపై విన్నవించడం జరిగిందని తెలిపారు. సహాయకుని పొదుపు పెంపున కు ప్రభుత్వం హ్యాండ్లూమ్ కమిషనర్ శైలజ రామయ్య ర్ జీవో జారీ చేసిందని , తెలిపారు. వాటా పెంపునకు యధావిధిగా పెంచుతూ ఇచ్చిన ఆర్డర్ ఇప్పించిన రాష్ట్ర చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర హ్యాండ్లూమ్ కమిషనర్ శైలజ రామయ్యర్, రాష్ట్ర చేనేత నాయకుల కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**వలిగొండ ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** రైతుల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో, ఆరూర్ లో ఆరూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో, వేములకొండలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులు మధ్య దళారీలకు అమ్మకుండా నాణ్యమైన సరుకును ప్రభుత్వ కొనుకోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొంది ఆర్థికంగా ఎదగాలని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భీమానాయక్, శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, సివిల్ సప్లై అధికారులు హరికృష్ణ, వనజాత, బాలమణి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, చిట్టెడి వెంకట్ రాం రెడ్డి, నూతి రమేష్, గుఱ్ఱం లక్ష్మా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సంజీవ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, బుర్ర నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 21న సికింద్రాబాద్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ పోస్టర్ ను స్థానిక



శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులు బత్తిని సహదేవ్, ఉద్యమ కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు మల్లం వెంకటేశం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కార్యదర్శి కదిరేని స్వామి, ఏక్కల దేవి శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప, కన్నెకంటి శ్రీనివాసచారి, కొండూరు సత్తయ్య, ఎదురు గట్ల చిన్నయాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జ్యోతిరావు బాపూలే జయంతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 .(వార్త వేదిక సూర్య):** నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా



నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరంగి రవి కుమార్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే వర్ణాధిక్యత ను నిరసిస్తూ అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసినాడని, స్త్రీల విద్య కోసం పరితపించినాడని, తన జీవితాన్ని బలహీన వర్గాల ప్రజల కోసం త్యాగం చేసినాడని మరియు సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాల పైన పోరాటం చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా అంతటి శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ బోధన ,బోధ నేతర సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే

- మూడ నమ్మకాల నిర్మూలన సంఘం రంగారెడ్డి కమిటీ జిల్లా అధ్యక్షులు గనిమళ్ళ శ్రీరాములు
- ఎమ్ ఎన్ ఎస్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎల్బి నగర్ చౌరస్తాలో పులే జయంతి
- మూడ నమ్మకాల నిర్మూల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ పిలుపు మేరకు కార్యక్రమం

**రంగారెడ్డి/వార్తా వేదిక సూర్య :** మహాత్మ జ్యోతిరావు పులే భారత సాంఘిక విప్లవ పితామహుడనీ మూడ నమ్మకాల నిర్మూలన సంఘం రంగారెడ్డి కమిటీ జిల్లా అధ్యక్షులు గనిమళ్ళ శ్రీరాములు అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆధునిక భారతదేశ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతి కార్యక్రమాన్ని మూడ నమ్మకాల నిర్మూల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ పిలుపు మేరకు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎల్బి నగర్ చౌరస్తా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పులే విగ్రహానికి పూలమాలలు వేసి నల్ల చొక్కాలతో నినాదాలు చేస్తు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మూడ నమ్మకాల నిర్మూలన సంఘం రంగారెడ్డి కమిటీ జిల్లా



అధ్యక్షులు గనిమళ్ళ శ్రీరాములు మాట్లాడుతూ నేటి సమాజానికి మహాత్మా శ్రీ జ్యోతిరావు పూలే ఆలోచన విధానం అవసరమని అన్నారు. పులే మహారాష్ట్ర పూణేలో, 1827 ఏప్రిల్ 11న అట్టడుగు వర్గంలో జన్మించే నాటికి మనువాద ధర్మం నాలుగు పాదాలు నడుస్తోందని కుల వ్యవస్థలో అట్టడుగు ఉన్న, సమాజంలో పురుషులకు సమానంగా ఏమాత్రం అవకాశాలు పంచుకునే పరిస్థితి స్త్రీలకు లేదన్నారు. ముఖ్యంగా బాలికలు పాఠశాలలకు వెళ్లి చదువుకోవడం తప్పుగా భావించేవారని అటువంటి పరిస్థితులను ఆయన మార్చాలని పూలే నడుం బిగించారన్నారు. మహిళా విద్యను ముందు తన ఇంటి నుంచి ప్రారంభించారు. సావిత్రిబాయికి తానే చదువు నేర్పి ఆమెను ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారన్నారు.

ఆయన పోరాటం అంత మూడనమ్మకాలు,చదువు,కుల వివక్షత, విటిపైనే కొనసాగింది అని అన్నారు.ఆయన ఆశయాలు సాధించడం కోసం ఎమ్ ఎన్ ఎస్ లోని ప్రతి సభ్యుడు కృషి చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు గనిమళ్ళ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కనకయ్య, సహాయ కార్యదర్శి బాబు రావు, వసంత్ కుమరు, సూర్యాపేట అధ్యక్షులు బరిగేలా అంజన్న, జోగులాంబ జిల్లా అధ్యక్షులు ఎదుల నాగరాజు, కమిటీ సభ్యులు శ్రీనివాసులు నారిమళ్ళ, నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి నీలకంఠం, రాజు వెంకన్న, కరుణాకర్, నందగిరి లింగయ్య , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: సిపిఎం డిమాండ్

**మోత్కూరు, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):**

ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మోత్కూరు.మండలం పాటిమట్ల గ్రామంలోని దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికి, నేటికీ కాంటాలు వేయకపోవడంతో రైతులు దాన్యం పోయడానికి స్థలం, దాన్యం తడవకుండా కప్పడానికి టార్పర్లు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

రైతులు అరుకాలం కష్టపడి, పెట్టుబడులు పెట్టి పండించిన పంట



అకాల వర్షాలతో పొలాలలో పంట నెలకొరిగి, కల్లాలలో దాన్యం తడచి కొట్టుకపోయి నష్టం జరిగిందన్నారు. అదేవిధంగా మామిడి తోటల్లో కాయలు రాలి మామిడి రైతులు నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో ,క్షేత్రస్థాయిలో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి, తడచిన దాన్యాన్ని కూడ గ్రేడ్ వన్‌గా పరిగణించి మద్దతు ధరకు కొనుగోలు చేయ్యాలని, గన్ని బ్యాగులు, టార్పర్లు రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.మిల్లుల వేధింపులు తరుగు పేరుతో కోతలు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య, సాంబయ్య, చల్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం..

### బా.జ.పా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు

**మోత్కూరు, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని భా.జ.పా రాష్ట్ర ఉపాధ్యక్షులు, తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. మాహాత్మ జ్యోతిరావు పూలే జయంతి 198వ, జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి భా.జ.పా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే తన చిన్నతనం నుంచే సామాజిక సమస్యలపై అధ్యయనం చేసుకుంటూ పేద ప్రజల జరుగుతున్న అన్యాయాలపై ఎదిరించి ప్రశ్నించే తత్వం నేర్చుకుని పేదల పక్షాన నిలబడిన గొప్ప వ్యక్తులను పూలే ఒకరని ఆయన సేవలను కొనియాడారు. పూలే ను ఆదర్శం తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూకృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో భా.జ.పా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్త, ఎడ్ల రాము,కూరాకుల వెంకటేశ్వర్లు, పోచం సోమయ్య, కందుకూరి ప్రకాష్, సజ్జనం మనోహర్, ముత్తినేని తిరుమలేష్ ఆరే శ్రీను, పురుగుల కృష్ణ, జీనుకల దశరథ, కన్నె బోయిన కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన రామన్నపేట సి.ఐ వెంకటేశ్వర్లు



**రామన్నపేట, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):**

ఏప్రిల్14 నుంచి 20 వరకు 6 రోజులపాటు 16మండలాలు, 55 గ్రామాలు 250 కిలోమీటర్లు డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లపై యువతను చైతన్య పరిచేందుకు డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ను రామన్నపేట సి.ఐ వెంకటేశ్వర్లు,ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ వీరన్న,ఎక్సైజ్ ఎస్సై శోభారాణి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని మాదకద్రవ్యాలు మారుమూల గ్రామాల్లోకి, పాఠశాలల వరకు చేరడం ఆందోళనకరమైన విషయమని అన్నారు. గ్రామాల్లో యువత డ్రగ్స్ గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి నిండు జీవితాలను బలి చేసుకుంటున్నారని యువతలో చైతన్యం తీసుకురావడానికి సైకిల్ యాత్ర దోహదం చేస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్,మండల అధ్యక్షులు శానగొండ రామచంద్రం,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల ఐలయ్య, మాజీ జిల్లా నాయకులు మునుకుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల నాయకులు ఆకిటి శీను, మేడి ముకుంద, గుణగంటి మల్లేష్, కూనూరు నరేష్, ఆవనగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య):**

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం లో సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని నిర్వహించారు. ముందుగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిచారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతి రావు పూలే తొలి తరం సంఘ సంస్కర్త అని,ఆ రోజుల్లో మహిళలకు చిన్న వయస్సులో పెద్ద వయస్సు వారితో పెళ్లిళ్లు చేయడంతో వింతతువులుగా మారె వారని, అట్లాంటి వారిని చేరదీసి తన భార్య సావిత్రి భాయి పూలే తో కలిసి చదువు చెప్పించి వారి కాళ్ళ మీద వారు నిలబడే విధంగా చేసేవారు, వింతతు పనర్వివాహాలను చేసేవారు అది తట్టుకోలేని మనువాదులు జ్యోతి రావు పూలే, సావిత్రి బాయి పూలే పై దాడులు చేసేవారు. స్త్రీ స్వేచ్ఛ కోరుకునేవారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటు పడిన మహనీయులు జ్యోతి రావు పూలే అన్నారు.నేటి కాలంలో కూడ కుల వివక్షత ప్రతిఘటన చేసినందుకు ప్రతి ఏటా 1000 పైగా చంపబడ్డారు. సంవత్సరానికి 50000దాడులకు గురి అవుతున్నారు.దళిత, గిరిజనలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయి.బి సి లకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో బిల్ పెట్టి కేంద్రానికి పంపిస్తే, దాని అమలు చేయడానికి బీజేపీ పూనుకోవడం లేదన్నారు. సామజిక న్యాయాన్ని బీజేపీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లు అమలు చేయడం లేదు. కేంద్రంతో పాటు రాష్ట్రం కూడ ఎస్సి, ఎస్ టీ, బీసీ లకు బడ్జెట్ లో సరియైన నిధులు కోటాయించడం లేదు. భవిష్యత్తు లో సామజిక న్యాయం కోసం జరిగే సభలు, ప్రదర్శనలు సదస్సు లో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై



జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ 1 వ శాఖ కార్యదర్శి ఆరూరి దుర్గయ్య, సహాయ కార్యదర్శి ఆడెపు రమేష్, 3 వ శాఖ కార్యదర్శి సురకంటి మోహనరెడ్డి, ఆరూరి శంబయ్య,దేశబోయిన లింగస్వామి,దేశబోయిన నర్సింహా, ఎరుకొండ బసవయ్య,గోలి సాయి కిరణ్, గోలి నరసింహ, చిర్రగోని లింగయ్య, సురకంటి రాంరెడ్డి, నర్సిరెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా హస్తినపురం డివిజన్ పరిధిలోని జెడ్.పీ.రోడ్డు వై జంక్షన్ వద్ద భారస పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల శివారెడ్డి ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన వారి చిత్రపటానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూబడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. వారు భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి, శ్రీనివాస్ యాదవ్, బాలంఈశ్వర్, అనిత, శ్రీనివాస్ నాయక్, సల్వాచారి, ఇబ్రహీం, సయ్యద్, కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.




www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183




## లష్కర్ ఎస్సీబీ న్యూస్ లోగో ఆవిష్కరించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్ ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** సికింద్రాబాద్ నియోజకవర్గం చిన్న తోకట్ట బోయిన్పల్లి ఎంఆర్ బ్యాంకెట్ హాల్ లోని లష్కర్ ఎస్సీబీ న్యూస్ లోగో లాంచింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవ్రాం ఆమె మాట్లాడుతూ. నాన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు




## ధాన్యంపై పేరు రాస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి రైతుల కృతజ్ఞతలు..

**పాలకుర్తి, వార్త వేదిక సూర్య ఏప్రిల్:11**
పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామానికి చెందిన రైతు గాదరి రామయ్య ఓ వినూత్న రీతిలో సీఎం రేవంత్ రెడ్డి మరియు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జె తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో సాగు చేసిన ధాన్యం రాశిపై రంగులతో రేవంత్ రెడ్డి యశస్విని రెడ్డి అని పదాలను రాసి, పక్కన త్రివర్ణపతాక శైలిలో అలంకరించి ప్రజల్లో ఆకర్షణీయంగా నిలిచారు..




ఈ చర్యతో రైతు రామయ్య ప్రభుత్వ పాలనపై, ముఖ్యంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీసుకున్న వేగవంతమైన చర్యలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రైతులకు అందుతున్న మద్దతు ధర, విధానాలు తమకు పెద్ద ఆదరణగా నిలుస్తున్నాయని, అలాగే స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు..
ఈ వినూత్న కృతజ్ఞతాభివ్యక్తి ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామస్తులు, ఇతర రైతులు ఈ చర్యను ప్రశంసిస్తూ, ఇదే విధంగా ప్రభుత్వానికి తమ అభినందనలు తెలియజేయాలని భావిస్తున్నారు. ఇది ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందన్న దానికి మరొక నిదర్శనంగా నిలిచింది.

## అక్షర స్కూల్లో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**దంతాలపల్లి, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):**
మండలంలోని స్థానిక అక్షర హైస్కూల్లో జరిగినటువంటి వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ సింగారపు యాకయ్య మాట్లాడుతూ సామాజిక కార్యకర్త సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అనునిత్యం కుల వివక్షతకు వ్యతిరేకంగా, వెనుకబడిన కులాలకు అండగా పోరాడారని, సత్యశోధక అనే సంస్థను స్థాపించారని వారు చేసిన సేవలను కొనియాడుతూ ఇలాంటి సంఘ



సంస్కర్తలు, సామాజిక కార్యకర్తలు ఉండడం వల్లనే ఈ దేశం సుభిక్షంగా మహోన్నతంగా ఉందని ఇప్పటికీ వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్లు దక్కుతున్నాయి అంటే వీరి చేసిన పుణ్యమే ఫలితం అని విద్యార్థిని విద్యార్థులకు క్షుణ్ణంగా వీరి యొక్క జీవిత చరిత్రను క్లుప్తంగా వివరించడం జరిగింది విద్యార్థినీ విద్యార్థులకు మీరు కూడా భవిష్యత్తులో ఇలాంటి పోరాట పటిమలకు సన్నద్ధంగా ఉండాలని సూచించడం జరిగింది కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీధర్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్ బి నగర్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):**
సామాజిక పరివార్తనా పితామహుడు, మహా తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, మన్సూరాబాద్ మాజీ



కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి ముఖ్య అతిదులుగా పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జ్యోతిరావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి నాగరాజు పోచబోయిన జగదీష్ యాదవ్, యాదగిరి, జోగు రాములు, పూలే యువజన సంఘం శ్రీధర్ శనిగరపు స్వామి నరేష్ చారి, అనిల్ కుమార్, సోమేశ్ కుమార్, నిరంజన్, చంద్ర శేఖర్, బాలకృష్ణ తదితరులున్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- దేశంలో సామాజిక న్యాయం, విద్యా సమానత్వం కోసం పోరాడిన మహానేత
- మహాత్మా పూలే అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి చూపిన మహానుభావులు
- మహిళల కోసం, అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడు.

**మైలర్ దేవ్ పల్లి 11 ఏప్రిల్ ( వార్త నివేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మహేశ్వరం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై జయంతిని ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖులు ప్రసంగించారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,"మహాత్మా జ్యోతిరావు పూలే మన దేశంలో సామాజిక న్యాయం, విద్యా సమానత్వం కోసం పోరాడిన మహానేత. మహిళా విద్య, దళితుల హక్కుల కోసం ఆయన చేసిన సేవలు అపూర్వమైనవే. ఆయన చూపిన



మార్గంలో నేటి యువత నడవాలి. ప్రభుత్వాలు పూలే గారి ఆశయాలను అమలు పరచడానికి కట్టుబడి ఉండాలి" అని తెలిపారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "మహాత్మా పూలే అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి చూపిన మహానుభావులు. విద్యా హక్కు ప్రతి ఒక్కరికి అందాలని ఆయన కలగన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, విద్యా, ఆరోగ్యం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు. మాజీ విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, "మహాత్మా జ్యోతిరావు పూలే మహిళల కోసం, అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడు. వారి ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకం.




విద్య అందరికీ అందుబాటులో ఉండాలని పూలే గారి కల. నేను విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనే నాకు ప్రేరణ. సమానత్వం, హక్కుల సాధన దిశగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు నడిపించగలిగాం" అని గుర్తు చేశారు.
"మహాత్ముల జీవితం నుంచి యువత ప్రేరణ పొందాలి. వారి ఆశయాలను నేటి పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయడం మన బాధ్యత. పూలే గారి ఆశయాల సాధన కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# తేమ,తాలు పేరుతో బస్తాకు 2 కిలోల కోత - పట్టించుకోని అధికారులు

**-నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి**

**నల్గొండ జిల్లా జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 .(వార్త వేదిక సూర్య):**
యాసంగి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని రైతులను ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అర్జాలబావి ,తిప్పర్తి మాడ్గులపల్లి,వేములపల్లిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ,నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాఎనాగం వర్షిత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో రైతులు పడిగాపులు కాస్తున్నారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో జిల్లా మంత్రులు సివిల్‌సప్లయ్ అధికారుల తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఉద్దేశపూర్వకంగానే ధాన్యం కొనుగోళ్లను ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.ప్రభుత్వం ఈ సీజన్‌లో 70 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఇందుకోసం రూ.16 వేల కోట్లకుపైగా నిధులు అవసరం.దీంతోపాటు కనీసంగా 25 లక్షల టన్నుల సన్నధాన్యం కొనుగోలు చేస్తే బోనస్ రూపంలో మరో రూ.1,200 కోట్లకు పైగా అవసరమని వెచ్చించడం ఇష్టంలేకనే ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో జాప్యం చేస్తున్నదనే విమర్శలొస్తున్నాయి.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అడపాదడపా అకాల వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడు, నాలుగు రోజులపాటు వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.దీంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట ఎక్కడ వానపాలై పోతుందోనని ఆందోళన చెందుతుదన్నారు.వర్షాలు పడితే, తడవకుండా ధాన్యాన్ని కాపాడుకొనేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదు. రైతులకు ఇచ్చే టార్పాలీన్లను సైతం సరఫరా చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు.ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు,మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేసి మంత్రులకు కమిషన్లు చెల్లిస్తుందన్నారు.కమీషన్లకు కక్కృతి పడి మిల్లర్లతో చీకటి ఒప్పదం చేసుకోని కొనుగోళ్లలో ఉదేశ్యపూర్వక జాప్యం చేస్తున్నారన్నారు.
ఈ సందర్భంగా బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీ డాఎఎ నాగం వర్షిత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి ధాన్యం పండించిన రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. ధాన్యం డబ్బుల కోసం దైన్యంగా ఎదురు చూడాల్సి వస్తున్నది. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మి రోజులు గడుస్తున్నా డబ్బులు చేతికి అందకపోవడంతో



ఇబ్బందిపడుతున్నారు.ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు, మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు నష్టం చేస్తున్నారు.ధాన్యం మద్దతు ధర రూ.2,320తోపాటు బోనస్ రూ.500 కలిపి రైతులకు రూ.2,820 దక్కాలి. కానీ, మొన్నటివరకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.2,400 వరకు చెల్లించిన మిల్లర్లు ఇప్పుడు రూ.2,200 మాత్రమే చెల్లిస్తున్నారు. అదేమిటని ప్రశ్నిస్తే.. 'మా ధర ఇంతే ఇష్టముంటే అమ్ము.. లేకుంటే లేదు' అని తెగేసి మిల్లర్లు చెప్తున్నారు. పోనీ,వ్యాపారుల వద్దకు వెళ్లకుండా,సర్కారుకే అమ్ముకుందామంటే.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో అనేక ఇబ్బందులు నానా రకాల కొర్రీలతో రోజుల తరబడి తిప్పుకొంటున్నారు. సర్కారు పెట్టే కొర్రీలు,ఇబ్బందులు భరించలేక రైతులు వ్యాపారులకే నష్టానికి అమ్ముకుంటు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి శేత్ర స్థాయిలో కొనుగోళ్ల కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించి కొనుగోళ్లు వేగవంతం చేయాలనీ కోరారు.జిల్లా మంత్రి కోమటి రెడ్డికి కమిషన్ ల మీద ఉన్న సోయి రైతుల పడుతున్న ఇబ్బందుల మీద లేదన్నారు.ఫోటో షూట్ ల పేరుతో మంత్రులు తిరుగుతున్నారన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిసాన్ మోర్చా జాతీయ నాయకులు శ్రీ గోలి మధుసూదన్ రెడ్డి , పాపయ్య గౌడ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పడమటి జగన్మోహన్ రెడ్డి ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ. పోతెపాక లింగస్వామి ,జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరా చారి ,పట్టణ అధ్యక్షులు శ్రీ మిర్యాల వెంకన్న ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి ,అశోక్ రెడ్డి ,బిజెపి నాయకులు పక్కీరు మోహన్ రెడ్డి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి నవీన్ రెడ్డి , పిన్నింటి నరేందర్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటియుసి) నల్లగొండ జిల్లా ఏడవ మహాసభలు జయప్రదం చేయండి

**భవన నిర్మాణ కార్మిక సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు**

**నల్లగొండ, ఏప్రిల్ 11( వార్త వేదిక సూర్య):**
తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం నల్లగొండ జిల్లా ఏడవ మహాసభలు నెల 12వ తేదీ శనివారం నల్లగొండలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్నాయని ఈ మహాసభకు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజిలేని సమరశీల పోరాటాలు నడుపుతుందని అన్నారు సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అందించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. భవన నీర్మాణ కార్మికుల సమస్యలపై ఈ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని ఆయన తెలిపారు. మహాసభకు ముఖ్యఅతిథిగా నలగొండ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జిని రత్నాకరావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.

## తాటి చెట్టు నుండి పడి గీతా కార్మికుడు మృతి

**ఆలేరు, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీ పేట గ్రామానికి చెందిన దూడల ఆంజనేయులు గౌడ్ 45 రోజువారి గానే కల్లుగీత కోసం తాటి చెట్టు ఎక్కడం జరిగింది . కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి జారి పడడం జరిగింది. చాతిలో మరియు వెన్నుపై బలమైన గాయాలు కావడంతో హుటా హుటిన ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. పరిస్థితి విషమించడంతో



ఆంజనేయులు గౌడ్ ని హైదరాబాదులోని సుప్రజ హాస్పిటల్ కి తరలించారు చికిత్స పొందుతూ ఆంజనేయులు గౌడ్ మధ్యాహ్నం 12 గంటలకు మరణించడం జరిగింది.

# ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి...

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):**
ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు .
శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వయో వృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని దివ్యాంగులు దరఖాస్తులను సమర్పించగా, తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, పిల్లలు తమను పోషించే విధంగా చూడాలని, అలాగే భూముల సమస్యలు ష్కరించాలని కోరుతూ వయోవృద్ధులు దరఖాస్తులను సమర్పించారు. శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో (72) మంది దివ్యాంగులు, వయోవృద్ధులు వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాని ద్వారా వచ్చిన దరఖాస్తుల



పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.
కాగా కర్ణాటక రాష్ట్రం గుల్బర్గ పట్టణానికి చెందిన నాగమ్మ అనే మహిళ మనస్థాపానికి గురై ఇంట్లో నుండి బయటకు వచ్చి నల్గొండ రైల్వే స్టేషన్ లో ఉండగా సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ గుర్తించి మహిళా శిశు సంక్షేమ శాఖకు సమాచారం అందించగా, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగమ్మను వైద్య కళాశాలలో చేర్పించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం గత 3 రోజులుగా సఖి సెంటర్లో ఆశ్రయం కల్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, శుక్రవారం నాగమ్మ కుటుంబ సభ్యులు నల్గొండకు రాగా, జిల్లా కలెక్టర్ సమక్షంలో నాగమ్మ ను కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణ, వారి బాగోగుల బాధ్యత వారు కన్న పిల్లలపై ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి తల్లిదండ్రులను ప్రేమానురాగాలతో చూసుకోవాలని అన్నారు.
అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, నల్గొండ , దేవరకొండ, చండూరు ఆర్డీవోలు వై. అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సదరం సర్టిఫికెట్లకు సంబంధించి యు డి ఐ డి పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

# మోత్కూరులో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మోత్కూరు,ఏప్రిల్ 11 ( వార్త వేధిక సూర్య):** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగాలి

బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లా డుతూ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకోబు రెడ్డి చిప్పలపల్లి మహేంద్రనాథ్,ఆర్

ఎస్ . ఎస్.మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్ ,మర్రి అనిల్,కూరెళ్ల పరమేష్ , పానుగుల్ల విష్ణుమూర్తి, మెరుగు యాదగిరి ,చేతరాశి వెంకన్న, ,జిట్ట సాయికుమార్ ,పొన్నె బోయిన మత్స్యగిరి, దాసరి నరేష్,అన్నందాసు విధ్యాసాగర్, మొరిగాల శ్రీనివాస్,చుక్క అశోక్, ,కూరెళ్ల ఇంద్ర శేఖర్ బందేల శ్రీనివాస్ ఎల్లంల వీరస్వామి, మొరిగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



**సీపీఎం ఆధ్వర్యంలో...**

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు బొల్లు యాదగిరి, రాచకొండ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సంద ర్భంగా మోత్కూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండుగోని రామచంద్రు, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి అవిశెట్టి అవిలిమల్లు, పోలినేని ఆనందమ్మ, ముద్దం జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

**కొండగడపలో సేర్ప్ ఆధ్వర్యంలో ....**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ లోని కొండగడప గ్రామంలో సేర్వ్ సంస్థ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా కన్వీనర్ ఎర్రవెల్లి నర్సయ్య, గ్రామస్థులు లెంకల వేణు, బద్దుల చిట్టిబాబు, కన్నెబోయిన లింగం తదితరులు పాల్గొన్నారు.

**పాటిమాట్లలో సీపీఎం ఆధ్వర్యంలో ....**

మోత్కూరు మండలంలోని పాటిమాట్ల గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి సంద ర్భంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గ్రామ శాఖ కార్యదర్శి కురిమేటి యాదయ్య, మండల నాయకులు మెతుకు సాయిలు, సోమయ్య, సాంబయ్య లక్ష్మీ నర్సమ్మ, లచ్చయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**తహాశీల్దార్ కార్యాలయంలో.....**

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాల యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ ఉపేందర్, ఆర్.ఐ.సుమన్, రికార్డు అసిస్టెంట్ దాసరి వీరన్న సిబ్బంది నర్సింహ్మా, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే : సిపిఎం

**వలిగొండ ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య):** సమాజంలో పేరుకుపోయిన బ్రాహ్మణ ఆధిపత్య సమాజానికి వ్యతిరేకంగా అందరికీ సామాజిక సమానత్వం, విద్య ఉండాలని తన జీవితాంతం కృషిచేసి గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల్లో పుట్టిన మహాత్మ జ్యోతిబాపూలే అనేక అవమానాలను, వివక్షతలను ఎదుర్కొని వాటిని రూపుమాపేందుకు తన జీవితాంతం కృషి చేశాడని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలకు విద్య అందించాలని ఉద్దేశంతో తన ఇంటి నుండే విద్యను అందించేందుకు కృషిచేసి తన భార్య సావిత్రిబాయి పూలే ని



మొదటి ఉపాధ్యాయురాలుగా తయారుచేసి సమాజంలో మహిళలకు విద్య అందించేందుకు ప్రత్యేకమైన కృషి చేశారని, 1948 సంవత్సరంలో మొదటి పాఠశాలను మహారాష్ట్రలో ప్రారంభించి అనేకమంది మహిళలకు అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యను అందించారని, అదేవిధంగా సమాజంలో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ వితంతువులకు వివాహం చేయాలని పోరాడి అనేక మంది వితంతువులకు స్వేచ్ఛ కల్పించిన గొప్ప మహనీయుడని, ఆయన ఆశయసాధనకు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కవిడె సురేష్, నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, కర్నాటి మత్స్యరాణి, చేగూరి నగేష్, బండమీది సుందరయ్య, వడ్డెమాని రవి, వడ్డెమాని మధు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే అడుగు జాడలో నడవాలి..

**- బీసీ నేతలు శ్రీనివాస్ గౌడ్, నర్సింహ్మ**

**మోత్కూరు: ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మ"లు పిలుపునిచ్చారు.

శుక్రవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ , నర్సింహ్మలు మాట్లాడుతూ ముంబాయిలోని నిరుపేద "మాలి " కుటుంబంలో జన్మించిన జ్యోతిరావు పూలే 18వ శతాబ్దంలో నాడు జరుగుతున్న కుల వివక్ష, అంటరానితనం పై ఎదురొడ్డి పేదల పక్షాన పోరాటాలు నిర్వహించారని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు బొడ్డుపల్లి మైసయ్య, బత్తిని సోమయ్య, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ గాంధీ పార్క్ లో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్



ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు, అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు,అణగారిన వర్గాల, మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన ధీరుడు, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఆయన గురించి పలువురు మాట్లాడుతూ.భారతదేశ బడుగులకు చదువులు నేర్పిన తొలి మహాత్ముడు బహుజన జీవుల జీవనదీపం ,కుల వివక్షతకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడి అండగా నిలిచిన పోరాట యోధుడు ,విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిద్దామని అన్నారు. అలాగే ఆయన విగ్రహానికి దాతలుగా మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గారు, కుక్కల నరసింహ గారు బీసీ సంక్షేమ సంఘంజిల్లా కార్యదర్శి మునుకుంట్ల సత్యనారాయణ గారు హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బొంగు జంగయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మునుకుంట్ల సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఆదిమూల శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్య దర్శి సిలివేరు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ సూర్యతేజ, బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు బండిగారి వెంకట్ , బీసీ యువజన సంఘం చౌటుప్పల్ మండల అధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల నరసింహ, తెలంగాణ ఉద్యమకారులు లింగస్వామి,విశ్వకర్మ స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్,పశువుల యాదయ్య, గంగాపురం శీను, శ్యామ్, బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండలంఉపాధ్యక్షులు నవీన్, తోనేశ్వర్, శైలేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం: డివైఎఫ్ఐ

**వలిగొండ ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** డ్రగ్స్,గంజాయి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.




శుక్రవారం మండల కేంద్రంలో యువ చైతన్య సైకిల్ యాత్రకు సంబంధించిన కరపత్రాలను బీసీ కాలనీ,శ్రీ వెంకటేశ్వర కాలనీలో యువకులకు ఇచ్చి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ మాట్లాడుతూ

హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డెమాన్ మధు,జరుగుమల్ల శ్రీకాంత్,బండమీది సుందరయ్య, వరికుప్పల రవి,నారి వెంకటేష్, శ్రీను అనగంటి గణేష్, నల్లగంటి సాయి, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మహాత్మా పూలే జయంతి వేడుకలు


**రామన్నపేట:ఏప్రిల్ 11(వార్తా వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంత కృషి చేసిన సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త. ఆధునిక యుగ వైతాళికులు మహాత్మా జ్యోతిబా పూలే అని




ప్రాథమిక ఉన్నత పాఠశాల పల్లివాడ ప్రధానోపాధ్యాయులు రాచకొండ సుధారాణి అన్నారు. ఏప్రిల్ 11, శుక్రవారం రోజు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు పల్లివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే గొప్పతనాన్ని వివరించి వారి అడుగు జాడల్లో నడవాలని పాఠశాల విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు ఘాసీరాం, పాల్వంచ హరికిషన్, రఘురాంరెడ్డి, జయశ్రీ, నిర్మలాదేవి, కృష్ణయ్య, భూపాల్, లలిత తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ ఏప్రిల్ 11 (వార్తావేదిక సూర్య):** మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపల్లి రాము ఇటీవల ప్రమాదవశాత్తు గ్యాస్ పైప్ లైన్ లీకేజీ ప్రమాదంలో గాయపడి గురువారం మృతి చెందగా మృతుని కుటుంబాన్ని శుక్రవారం గ్రామ మాజీ



సర్పంచ్ శ్రీ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి పరామర్శించి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగ బాలయ్య, కొండే కిష్టయ్య, మంగ జగన్, పోలేపల్లి రాములు, మంగ పాండు, సోములు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మోత్కూరు ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా మోత్కూరు పట్టణంలో ఉన్నటువంటి అభయాంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప



సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి భక్తులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, దాసరి వీరన్న, అన్నం దాసు రామలింగం, గౌరు సత్యనారాయణ, ఆరాని శేఖర్, పోలినేని స్వామి నాయుడు, జిల్లా కనకరత్నం, పోలినేని ఆనందమ్మ, నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ ఆలయానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**మోత్కూరు, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని గాంధీనగర్ కాలనీ లో మైసమ్మ ఆలయానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీనగర్ కాలనీ చెందిన ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఆలయ నిర్మాణాన్ని నిర్మించు



కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కూరెళ్ల శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేష్, మాజీ మండలాధ్యక్షులు మెంట నగేష్ కూరెళ్ళ రాజశేఖర్, పాలోజు శేఖరా చారి, తదితరులు పాల్గొన్నగా..అర్చకులు పారునంది హరిబాబు శర్మ శాస్రోక్తంగా పూజలు చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్‌నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

**నారాయణపురం,ఏప్రిల్11(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఉబేదుల్లా కొత్వాల్ ని హైదరాబాదు లోని హజ్ హౌస్ లో సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందజేసి, మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైనారిటీల అభివృద్ధికి దోహద పడతా అని భరోసా కల్పించినందుకు ఉబెదుల్లా కొత్వాల్ కి కైసర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కలిసిన మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్11(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో బి ఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 12న తన కుమార్తె మైత్రి రెడ్డి (శంషాబాద్ (కెఎల్‌సిసి కన్వెన్షన్) లో జరిగే వివాహానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను స్పీకర్ కు ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఆయన వెంట నాయకులు రవి, శేఖర్, తదితరులు ఉన్నారు.



## అభిసాయి దత్త ట్రస్టులో శబరిమల అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు


**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 11,(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం),ఏప్రిల్ 11: శబరిమల అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి మేడిపల్లి వారి ఆధ్వర్యంలో బాబు గురు స్వామి మార్గదర్శకంలో అభి సాయి దత్త ట్రస్టులోని 40 మంది అనాధ పిల్లలతో కలిసి అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు ఘనంగా




నిర్వహించారు. అనాధ పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు మరియు నోట్ బుక్స్, పెన్స్ అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, శ్రవణ్ కుమార్,లింగస్వామి, రాము శేఖర్ రెడ్డి నగేష్, నాగరాజు భాను సాయి సత్యనారాయణ భరత్ సురేశ్ రవికిరణ్ రమేష్,శ్రీకాంత్,అరవింద్ పాల్గొన్నారు.

## దివిస్ సంస్థ వారి సేవలు అభినందనీయం

**వలిగొండ ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** పేద ప్రజలకు దివీస్ ల్యాబరేటరీ వారు చేపడుతున్న సేవలు అభినందనీయం అని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో 5,36,000 రూపాయల వ్యయంతో ఏర్పాటు. చేసిన వాటర్ ప్లాట్ ను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివిస్ సంస్థ వారు ఈ ప్రాంత గ్రామాలలోని పేద ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని, వేములకొండ గ్రామ



అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తున్నందుకు దివిస్ వారిని అభినందిస్తున్నామని అన్నారు. వాటర్ ప్లాంట్‌ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి, నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, రాములు, రసూల్, దివిస్ ప్రతినిధి సాయి కృష్ణ, వేంకటేశ్వరలు తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మ జ్యోతిరావ్ పూలే-చదువుల తల్లీ సావిత్రి బాయి పూలే దంపతులకు

# భారత రత్న ప్రకటించాలి

### ఓసీ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మాజ్యోతీ రావ్ పూలే 198వ జయంతి వేడుకలు

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 11, (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో ఓసీ,ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఓసీ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులతో కలిసి మాట్లాడుతూ..

భారత సమాజంలో కులాల బానిసత్వం పోవాలని వివక్షతకు వ్యతిరేఖంగా మొట్టమొదట ఉద్యమించిన వెలుగురేఖ మహాత్మా జ్యోతి రావ్ పూలే అని, మొదటగా తన జీవిత భాగస్వామి సావిత్రీబాయి పూలే కు అక్షరాలు నేర్పించి స్త్రీలకు,నిమ్న వర్గాలకు పాఠశాలలు స్థాపించి చదువును ప్రసాదించిన మహోన్నతుడు అని కొనియాడడం జరిగింది. మహాత్మ జ్యోతిరావ్ పూలే మరణానంతరం జన్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీఆర్ అంబేద్కర్ పూలే పోరాటాల గూర్చి తెలుసుకొని పూలేనే తన గురువుగా స్వీకరించాడని అన్నారు. సమాజం లో రుగత్మలు తొలగడానికి తమ జీవితం మొత్తం

దార పోసిన మహాత్మ జ్యోతిరావ్ పూలే - చదువుల తల్లీ సావిత్రి



బాయి పూలే దంపుతులకు భారత రత్న ఇవ్వాలని కోరడం జరిగింది. ఆ మహనీయులు వేసిన భాటల్లోనే వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఓసీ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు, నల్ల చంద్ర స్వామి మాదిగ, బోడ స్వామి మాల,మామిడి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పలపహాడ్ చంద్రా రెడ్డి,గట్టు శేఖర్ మాదిగ, మామిడి అనిల్మాదిగ,ఎలాగందుల విజయ్ పద్మ శాలీ,బెజ్జరబోయిన మహేష్ ముదిరాజ్,శిగ మల్లేష్ గౌడ్,వనం మధు ఎరుకల, మహమ్మద్ శానూర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు సరైన గుర్తింపు..

- మండల విలేకరులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ
- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

**బొమ్మలరామారం, 11ఏప్రిల్(వార్తా వేదిక సూర్య):**
ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో జర్నలిస్టు లందరికీ సరైన గుర్తింపు లభించిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో బొమ్మలరామారం మండలంలోని 22 మంది విలేకరులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్యల వారధిగా నిలిచే జర్నలిస్టులకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పనిచేస్తుం దన్నారు. జర్నలిస్టుల కష్టాలలో పాలుపంచుకునేందుకు వారి సొంత ఇంటి కలలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వానికి అండగా నిలిచి



సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఇళ్ల పట్టాలు కేటాయించిన స్థలాలలో ఇండ్లు నిర్మించుకుంటే బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందిస్తారని హామీలు ఇచ్చారు. అనంతరం మండల విలేకరులకు ఇండ్ల స్థలాల పట్టా పత్రాలను అందజేశారు.

కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఆర్ ఐ వెంకట్ రెడ్డి,



సీనియర్ అసిస్టెంట్ శోభ, నరేష్ నాయక్,మండల ప్రెస్ క్లబ్ నాయకులు చిలువేరు రాజమల్లారెడ్డి, ఎల్లబోయిన విశ్వనాథ్, బేతాళ లక్ష్మయ్య, సభ్యులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్

### ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ చామల ఫౌండేషన్ చామల భాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :**
యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలో ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ చామల పౌండేషన్ చామల భాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో యువత సన్మార్గంలో పయనించాలని గంజాయి మద్యం జూదం లాంటి వాటికి దూరంగా ఉండాలని కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని పోలీస్ శాఖ క్రీడలను ప్రోత్సహిస్తుందని క్రీడలతో మానసిక ఉల్లాసం దృఢత్వం



స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.

చామల భానుచదర్ రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్ ఉచిత రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 12 నుండి 18 వరకు ఉంటుందని టోర్నమెంట్ 20 నుండి 27 వరకు ఈ క్రీడలు కొనసాగుతాయని గెలుపొంది న విజేతలకు నగదు బహుమతి ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి ,చామల సురేష్ రెడ్డి, గంధమల్ల శ్రీకాంత్, గోగికార్ సంపత్, కర్రె ప్రవీణ్, బచ్చుపు రవి, భీమార్జున్, గోగికార్ సంజయ్, మహమ్మద్ ఇర్ఫాన్, బొజ్జ అవినాష్, దేవరకొండ మణి, దేవరకొండ కార్తీక్, గంజి మహేందర్ రెడ్డి, బుగ్గ చరణ్, గోగికార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలు వేసవిలో అడుగంటడం సహజం

### - భూగర్భ జల జల శాస్త్రవేత్త నీలం సుమన్

**రామన్నపేట, ఏప్రిల్ 11(వార్తావేదిక సూర్య):**
భూగర్భ జలాలు వేసవి కాలంలో అడుగంటడం సహజమేనని భూగర్భ జల శాస్త్రవేత్త నీలం సుమన్ శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఈ సారి పంట చేతికొచ్చే సమయంలో లో తక్కువ లోతులో వాటర్ పడ్డ సాటురేషన్ జోన్ లో 60 ఫీట్స్ నుండి 120 ఫీట్స్ మధ్యలో వస్తాయి. గ్రానైట్ రాయి లో రైతులు ఇంకా ఎక్కువ లోతుకు వేసుకుంటే ఎక్కువ నీళ్లు వస్తాయనే అపోహతో.. వందల ఫీట్స్‌ల లోతుకు బోర్ బావి తవ్వుకుంటే పైనా లోతులో పడ్డ నీళ్లు లోపలికి వెళ్ళే కొద్దీ ఎండిపోయిన పొరలు తగిలి వచ్చిన నీళ్లు కూడా పక్కకు వెళ్ళే పరిస్థితి వస్తుంది , వాన కాలం లో వానలు వచ్చినప్పుడు భూగర్భ జలాలలని వదిలిపెట్టకుండా ఎవరి పొలం లో పడ్డ ప్రతి చినుకుని ఒడిసిపట్టుకుని విధంగా, రీఛార్జ్ కంధకాలను తవ్వుకుని, ఇలాంటి నీటి ఎద్దడి సమయంలో రైతుల భూముల్లో నీటి మట్టం తగ్గకుండా ఉంటుంది, దీనికోసం రైతులు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ప్రతి మండల పరిధి లో ఉన్న ఎంపిడిఓ, ఈజీఎస్ సెక్షన్ లో ఉన్న అదనపు ప్రోగ్రాం ఆఫీసర్ నీ కలిసి మీ భూముల్లో అవసరమైన పనులని గుర్తించి, అలాగే తవ్వుకున్న , సక్సస్/ఫెయిల్యూర్ అయినా బోర్ బావుల చుట్టూ కందకాలు నిర్మించుకుని నీటిని నిల్వలు చేసుకుంటే భూమి యొక్క సహజ సిద్ధమైన సాయి నిల్వలు కొట్టుకుపోకుండా కాపాడుకోవచ్చు అని తెలిపారు. రెసిస్టివిటీ మీటర్ల సహాయంతో భూమి లోపల దాగి ఉన్న



నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉన్న ఫ్రాక్చర్/జోన్స్ లని కనుక్కోవచ్చు అని బోర్ పాయింట్ సర్వే విషయం లో హైడ్రో జియాలజిస్టులని కలిసి రైతుల అభిప్రాయాలని నివృత్తిచేసుకోవాలని సూచించడం జరిగింది.

# మోటకొండూరులో ఊరు చలో బూత్ చలో


### బిజేపి మండల అధ్యక్షుడు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజేపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్

### బొడ్రాయి వద్ద స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :**
భారతీయ జనతా పార్టీ మోటకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఊరు చలో బూత్ చలో కార్యక్రమాన్ని బిజేపి మోటకొండూరు మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూర్ బొడ్రాయి వద్ద స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు గ్రామ గ్రామాన బూతులో వాడవాడలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పార్టీని చేరువ చేస్తూ నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ప్రభుత్వ హాస్టల్స్, ఆసుపత్రులు అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ప్రజల సాధకబాదకాలను తెలుసుకుంటున్నామని, గ్రామాలలో పట్టణాలలో రాష్ట్ర పరిపాలన జరుగుతుందని ఏదైనా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తే గగోలు పెట్టి ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలను జరపకుండా రాష్ట్రం పరిపాలన సాగిస్తూ కేంద్ర ప్రభుత్వ 15వ ఫైనాన్స్ నిధులు గ్రామపంచాయతీలకు మునిసిపాలిటీలకు అందకుండా ప్రజా పరిపాలన పడకేసిందని కాబట్టి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్



చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి కరోనా సమయం నుండి 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యాన్ని తమవిగా చెప్పుకోవడం సిగ్గుచేటని ప్రతి పని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తుందని వివరించారు.

ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాలను ఆవిష్కరిస్తున్నామని ప్రజలలో పార్టీ పట్ల పూర్తి ఆదరాభిమానాలు ఉన్నాయని స్థానిక సంస్థలలో పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరుపై నడకే అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ , జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తండ కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు పీసరి తిరుమలరెడ్డి, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు,బైరపాక స్వామి, ఆలేటి నాగరాజు, బాల్ద నరసింహ, పల్ల జితేందర్ రెడ్డి, భూమండ్ల సతీష్, సుల్తాన్ మహేందర్, శనిగారం ప్రదీప్, రేగు ఉపేందర్, భూమండ్ల మురళి, నారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో
# జ్యోతిరావు పూలే జయంతి.

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):

సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిభాపూలే జయంతినీ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కొన్నారు. నల్లగొండలోని మహాత్మా జ్యోతిభాపూలే విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ భారతీయ ప్రధమ సామాజికవేత్త మహాత్మా జ్యోతిభాపూలే అని చెప్పారు. సమన్యాయం కోసం, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజం ఏర్పాటు చేశాడని చెప్పారు. బాలికలు చదువుకోవాలని తన భార్య సావిత్రీబాయి పూలే కు చదువు నేర్పించి ఆమెను మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఒక పాఠాలను ప్రారంభించి చదువు చెప్పించారాని తెలిపారు. ఆయన గొప్ప సంఘ సంస్కర్త అని గుర్తు చేశారు. అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూల తో పాటు మహిలోద్ధరణకు కృషి చేసిన భారతీయ సామాజిక సంస్కర్త అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోముల క్రాంతి యాదవ్, బోనగిరి సందీప్, శ్రీహరి, నిరంజన్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## పూలే ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గడియారం సెంటర్లోని పూలె విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ పూలె ఆశయసిద్ధికొరకు ప్రతి ఒక్కరు



కృషిచేయాలనీ కోరారు. కెసిఆర్ ప్రభత్వ హయాంలో బడుగుల విద్య కొరకు అనేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసారని,కులవృత్తులవారికి ఆర్థిక సహాయం చేసారని, ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు వెనుకబడిన వర్గాలకోసం అమలు చేసారని ఉన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని కొనసాగించాలని కొరారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు చీర పంకజ్ యాదవ్, గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి,అభిమన్య శ్రీనివాస్, బక్క పిచ్చయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, లోడంగి గోవర్ధన్,కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి,తుమ్మల లింగ స్వామి బొజ్జ వెంకన్న, ,కనగల్, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు.. అయిత గోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి..గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి,కౌకూరి వీరాచారి,
కొప్పోలు విమలమ్మ, వంటల అవినాష్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టిడిపి ఆధ్వర్యంలో
## మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):

మహాత్మా జ్యోతి రావు పూలే 199 వ జయంతి కార్యక్రమాన్ని నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నల్గొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జి ఎల్ వి.యాదవ్ ఆధ్వర్యంలోఆయన చిత్రపటానికి పూలమాల వేసి, క్లాక్ టవర్ సెంటర్ లో విగ్రహానికి పూలమాల వేసి ఎల్.వి.యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే సుమారు 175 సంవత్సరాల క్రితమే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే తో కలిసి బడుగు, బలహీన వర్గాలు, దళితులు, మహిళల అభివృద్ధి కోసం పాఠశాలలు స్థాపించి సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలు గ చేసి అనేక మందికి విద్యనందిచిన ఘనత ఆయనది



అన్నారు. విద్య ఉంటేనే అణగారిన వర్గాలు, మహిళలు అభివృద్ధి చెందుతారని ఉద్దేశం తోనే విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన మహానుభావుడు. అంటరాని తనం నిర్మలన కోసం, వితంతు వివాహాలు, బడుగు, బలహీన వర్గాల సంస్కరణల కోసం నిత్యం కృషి చేసిన మహాత్ముడు అన్నారు. వారి ఆశయబాటలోనే ఎన్.టి.ఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపించి బడుగు, బలహీన వర్గాల, దళిత వర్గాల కోసం కృషి చేసిన నాయకుడు ఎన్టీఆర్ . ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే చంద్ర బాబు నాయుడు గారు కూడా బడుగు, బలహీన వర్గాల కోసం కృషిచేస్తున్నారన్నారు. మహాత్మా జ్యోతి పూలే గారి ఆశయాల కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, జంపాల చంద్రశేఖర్, గంగాధర్ స్వరాజ్, గోవిందు బాలరాజ్, కాంచనపల్లి క్రాంతికుమార్, శ్రావణి నందిశ్వర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య, మహిళల బలోపేతానికి మహాత్మ జ్యోతిబాపూలే చేసిన
# కృషి అపూర్వం: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):

విద్య ,మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు . మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే సాధించిన ఘనత దేశానికి మార్గదర్శకమైందని , చదువు కోసం ,మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని అన్నారు. సామాజిక ఉద్యమకారునిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా ,అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే సేవలు నేటి సమాజం ఆచరిస్తున్నదని అన్నారు. జ్యోతిబాపూలే చేసిన సేవలను నేటి విద్యార్థులకు, చిన్న పిల్లలకు అధికారులు, సామాజిక వేత్తలు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల ,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి చదువుకునేలా ఒక్కోటి 200 కోట్ల రూపాయలతో “యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను” రాష్ట్రవ్యాప్తంగా స్థాపిస్తున్న దని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో 6 పాఠశాలలు మంజూరయ్యాయని, ఇందులో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు ఉంటారన్నారు. మూడో విడత దేవరకొండకు కుడా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మంజూరయ్యిందని తెలిపారు.కష్టపడి చదవటం తప్పా, చదువుకు దగ్గరి దారులు



లేవని, ఆందువల్ల విద్యార్థులు బాగా చదవాలని, ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలేని ఆదర్శంగా తీసుకొని బాగుపడాలని పిలుపుని చ్చారు. కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమానత్వం లేని కాలంలో “సత్యశోధక సమాజాన్ని” ఏర్పాటు చేసి సమానత్వానికి కృషి చేశారన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, సంఘసంస్కర్తగా సేవలందించారని తెలిపారు.

స్వాతంత్రం సాధించి 79 సంవత్సరాలైనప్పటికీ ఇంకా సమాజంలో కుల వివక్షత, రెండు గ్లాసుల విధానం అక్కడక్కడ అంటరానితనం ఉందని,వీటిని రూపుమాపేందుకు, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన,కుల వివక్షత, మహిళ విద్యకు కృషి చేసిన జ్యోతిబాపూలే మహానీయుడని అన్నారు .వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని ,ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విషయంపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు . అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే విద్య ప్రాముఖ్యతను విస్తరింప చేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు

,అణగారిన కులాలను పైకి తీసుకువచ్చేందుకు తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు.విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ , సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, చక్రధర్ తదితరులు మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్పి శివరామిరెడ్డి, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవ, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరై మహాత్మ జ్యోతిబాపూలేకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాగా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు మహాత్మ జ్యోతిబాపూలే గొప్పతనాన్ని తమ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆహుతులకు తెలియజేశారు.

## జ్యోతిబాపూలే ఆశయాలు సాధించడం అంటే ఉచిత నిర్బంధ విద్య అమలు చేయాలి

**- జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున.**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 .(వార్త వేదిక సూర్య):

భారతదేశంలో నిమ్న వర్గాలకు విద్యను అందించి సమాజ అభివృద్ధికి బాటలు వేసిన మార్గదర్శి మహాత్మా జ్యోతిబాపూలే అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున,
చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ అన్నారు. దొడ్డి కొమరయ్య భవనంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1827 ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే జన్మించారని అంటరానితనం కుల వివక్షత అనిచివేతలకు వ్యతిరేకంగా ఉద్యమించిన సంఘసంస్కర్త జ్యోతిబాపూలే అని అన్నార. మహాత్మ జ్యోతిబాపూలే విద్య యొక్క ప్రాధాన్యత తెలుసుకొని తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి పాఠశాలలు స్థాపించి బహుజనులకు నిమ్న జాతులకు విద్యాదానం



చేసిన సంఘసంస్కర్తలు అని అన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా బ్రాహ్మణుల సమాజం నుంచి ఎంత వ్యతిరేకత వచ్చినా వెనకడుగు వేయలేదని అన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడారు. వితంతువుల హక్కుల కోసం వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు. విద్యను అందించడమే కాదు వారికి సౌకర్యాలు కల్పించడంలో కృషి చేశారు మత ఉన్మాదం మనుషుల మధ్య చీలికలు తెచ్చే మనస్మృతికి వ్యతిరేకంగా సత్యశోధకు సమాజాన్ని స్థాపించి దాని ద్వారా అనేక విలువలు నేర్పిన మహా వ్యక్తి జ్యోతిబాపూలే అన్నారు. గులాం గిరి పుస్తకాన్ని రచించి బ్రాహ్మణుల అమానుష సూత్రాలను వ్యతిరేకంగా శూద్రులు అతిశూద్రులపై బ్రాహ్మణుల క్రూరమైనటువంటి వైఖరి హింసకు వ్యతిరేకంగా పోరాడారు సహపంక్తి భోజనాలకు కృషిచేసి కుల నిర్మూలనకు పోరాడారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ పట్టణ మండల నాయకులు పరిపూర్ణాచారి బొల్లు రవీందర్ అద్దంకి నరసింహ పోలే సత్యనారాయణ అవుతా రవీందర్ ఊట్కూరు మధుసూదన్ రెడ్డి బొంగురాల వెంకటయ్య ఆదిమల్ల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే స్ఫూర్తితో మూఢనమ్మకాల నిర్మూలన కృషి చేస్తాం: సిఐటియు

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11. (వార్త వేదిక సూర్య):

గొప్ప సంఘ సంస్కర్త, చదువు ప్రాధాన్యతను గుర్తించినవాడు, కుల వివక్షను, మూఢనమ్మకాలను వ్యతిరేకించిన మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో కార్మికుల్లో ఉన్న మూఢనమ్మకాల వ్యతిరేకంగా చైతన్య పరుస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. శుక్రవారం సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ ఏప్రిల్ 6 నుండి14 పిలుపులో భాగంగా సిఐటియు నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బేవరేజెస్ అమాలి వర్కర్స్ యూనియన్ గోదాం ఇందిరా నగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలు పెరిగి విద్యకు దూరమై వివక్షతకు గురై అవస్థలు పడుతున్న ప్రజలకు చైతన్యం కల్పిస్తూ అనేక సంస్క రణలపై పోరాడిన యోధుడని కొనియాడారు. సతీసహగమనం అంటరానితనం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ సొంతంగా పాఠశాలలు నెలకొల్పి తన భార్య



సావిత్రిబాయి పూలే కు మొదట విద్య నేర్పించి మహిళలకు విద్య నేర్పిన మహనీయుడు అని అన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు. దేశభక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు కార్మికులలో చిచ్చు పెడుతుందని అన్నారు.

దళితులు గిరిజనులు మహిళలపై విచ్చావిడిగా దాడులు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని భగ్నం చేస్తుందని ఆరోపించారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలపై హింస రెట్టింపు స్థాయిలో పెరిగిందని అనేక కేసుల్లో బాధితులపై హత్యలు అత్యాచార ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై కుల దురహంకార హత్యలు భువనగిరిలో అంబోజి నరేష్ ను మంథని లో మధు లను హతమార్చిన అమానుష ఘటనలు జరుగుతున్నాయన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉంటూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు.

మహనీయుల స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ మే 20న జాతీయ కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గాలు సన్నద్ధమవుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అవుట రవీందర్, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, తెలంగాణ బేవరేజెస్ హమాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు జేరిపోతుల సైదులు, కార్యదర్శి తొట్ల లింగయ్య, ఉపాధ్యక్షులు క్యాస రమేష్, కోశాధికారి తోర్పునూరి ప్రసన్నకుమార్, సభ్యులు పాయిల అరుణ్, వనపర్తి సైదులు, సోమలింగస్వామి, తొట్ల సోములు, మట్టిపల్లి పాండు, దొండ మధు, తదితరులు పాల్గొన్నారు

## ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మి, ఆడపిల్లల పట్ల వివక్ష చూపవద్దు

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.**

**భావితరాలను ప్రపంచానికి తీసుకువచ్చే గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి :**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11. (వార్త వేదిక సూర్య):

ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మిలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపించవద్దని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో దేవరకొండలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా “పోషణ జాతర” అమ్మ పోషణ- బిడ్డ లాలన అన్న అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. 50,60 సంవత్సరాలకు పూర్వం ఆస్పత్రులు అంతగా లేని సమయంలో 90% పైగా సాధారణ ప్రసవాలు అయ్యేవని, ఆ కాలంలో బాగా కష్టపడి పనిచేసేవారని, ప్రస్తుతం ఎలాంటి శారీరక శ్రమ లేకపోవడం ,సాంకేతికత పెరిగినందున అందరూ సిజేరియన్ ప్రసవాల వైపు వెళుతున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఎట్టి పరిస్థితులలో సిజేరియన్ ప్రసవాలకు వెళ్లకుండా, సాధారణ ప్రసవం చేయించుకోవాలని, డాక్టర్లు సైతం తల్లి ,బిడ్డ ప్రాణాలకు ఇబ్బంది ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ చేయాలని, లేదంటే సాధారణ ప్రసవాలు చేయాలని కోరారు. గర్భిణీ స్త్రీలు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇందుకు పౌష్టికాహారాన్ని తీసుకొవా లని, వారు బలంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డలు పుడతారని తెలిపారు .

ముఖ్యంగా నువ్వులు, బెల్లం,పల్లి, మిల్లెట్స్ ఆహారం తీసుకోవడం, ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తినాలని చెప్పారు. అలాగే కాలానికి అనుగుణంగా లభించే పండ్లు తినాలని , తల్లిపాలు సర్వరోగ నివారిని అని తల్లి పాలకు మించింది లేదని, ప్రతి గర్భిణీ స్త్రీ దీన్ని దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యవంతమైన



పిల్లలకు జన్మనివ్వలని, రెగ్యులర్గా డాక్టర్తో పరీక్షలు చేయించు కోవాలని, ఐరన్ టాబ్లెట్స్ వాడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, మహిళలకు, చిన్న పిల్లలకి ఇస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలకు ఉన్న అవకాశాలు ఎవరికి లేవని, ఆడ పిల్లలు ఇంటికి మహాలక్ష్మి లని, ఆడవారికి ప్రస్తుతం అంగన్వాడీలతో పాటు, పాఠశాలలు,రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని, వీరందరికీ సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని చెప్పారు. దేవరకొండ నియోజకవర్గానికి మరో 5 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ భావితరాలను ప్రపంచానికి తీసుకువచ్చే గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. డాక్టర్ల సలహాలను, సూచనలు పాటించాలని, పుట్టే బిడ్డ పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, పోషకాహారంపై దృష్టి పెట్టాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవద్దని, ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఆడ, మగ ఇద్దరూ సమానమని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపించవద్దని, కడుపులో ఉన్న బిడ్డను బ్రతకనీయాలని పిలుపునిచ్చారు. దేవరకొండ ప్రాంతంలో గర్భిణీ స్త్రీలు, మహిళల రక్తహీనతను దృష్టిలో ఉంచుకొని వారు ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను పౌష్టికాహారం పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ శాలిని, డాక్టర్ విజయ, తదితరులు మాట్లాడారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఏపీ డి శారద, హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ నుండి వచ్చిన డాక్టర్ రష్మీ, ఆర్డిఓ రమణారెడ్డి ,తహాసిల్దార్ ,ఎంపీడీవో, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ , గ్రామీణాభివృద్ధి శాఖల నుండి అధికారులు తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు జిల్లా కలెక్టర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషణ కిట్లను అందజేశారు. గర్భిణీ స్త్రీలు , బాలింతలు, కౌమర బాలికలను ఉద్దేశించి ఏర్పాటుచేసిన స్టాల్స్, మిల్లెట్స్ వంటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి

**- ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11. (వార్త వేదిక సూర్య):

పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న రైతు సంఘం ఏర్పడిందని చెప్పారు రైతులు వేశా కార్మికులు గ్రామీణ పేదలను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసేందుకు



సంఘం ఏర్పడినట్లు తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు రైతు సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటాలు చేస్తుందన్నారు. రైతు విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాసంగి సీజన్లో మిల్లర్లు అన్ని రకాల పంటలు కొనుగోలు చేసే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఢిల్లీలో 13 నెలల పాటు రైతులు ఉద్యమాలు చేశారని వాటి స్ఫూర్తితో భవిష్యత్తులో రైతులు మరింత బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి బండా శ్రీశైలం కుంభం కృష్ణారెడ్డి ఊట్కూరు మధుసూదన్ రెడ్డి నకరికంటి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఘనంగా అఖిల భారత కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ

**రైతాంగ పోరాటాల దిక్సూచి కిసాన్ సభ**

**తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్**

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ లో AIKS 89 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కిసాన్ సభ పతాకాన్ని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ఆవిష్కించారు అనంతరం కోమటి రెడ్డి చంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మాటూరి బాలరాజు గారు మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా భారత రైతాంగాన్ని స్వాతంత్ర ఉద్యమంలో ముందుకు నడిపించిన మార్గదర్శి అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్11న ఉత్తర్ ప్రదేశ్ లక్నోలో ఏర్పడింది అని స్వామి సహజానంద సరస్వతి, ఎన్.జి.రంగా, పుచ్చలపల్లి సుందరయ్య,



నేతృత్వంలో ఏర్పడి తెలంగాణలో సాయుధ రైతాంగ పోరాటం మహారాష్ట్రలో వర్లి ఆదివాసుల పోరాటం బెంగాల్లో తేబాగా పోరాటం కేరళలో వున్న ప్రవాయిలార్ అనేక పోరాటాలు పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు నిరసనగా దేశవ్యాప్తంగా 13 మాసాల పాటు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందని ఆ పోరాటాల్లో 750 మంది రైతుల ప్రాణ బలిదానాలతో మోడీ ప్రభుత్వాన్ని వెనక్కి కొట్టి నల్ల చట్టాలని వెనక్కి తీసుకునేలా మహత్తర పోరాటం నిర్వహించిన ఘన చరిత్ర అఖిల భారత కిసాన్ సభ అని తెలిపారు దొడ్డిదారిన మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలని మరో రూపంలో తీసుకువచ్చేటువంటి కుట్రలని రైతుల అప్రమత్తంగా ఉండి తిప్పి కొట్టాలని సూచించారు.

కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రైతుల్ని నిరంతరం చైతన్య పరుస్తూ కీలకంగా భూమిక నిర్వహించినటువంటి కిసాన్ సభ స్ఫూర్తితో రైతు ఉద్యమాలకు పదును పెట్టాలని పేర్కొన్నారు స్వామినాథన్ సిఫార్సులని అమలు జరిగే విధంగా రైతులని పోరాటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి పిఏసిఎస్ డైరెక్టర్ దయ్యాల నరసింహ, జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి మదపురం రాజు, వల్దాస్ అంజయ్య, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబాయిన వెంకటేశం, ఆర్ సుదర్శన్ మల్లారెడ్డి ,వల్దాస్ వెంకటేశం, వీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**- బట్టుపల్లి అనురాధ ఐద్వా (మహిళా సంఘం) జిల్లా కార్యదర్శి**

**ఆలేరు, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** శనివారం రోజున ఆలేరు పట్టణంలోని కాటమయ్యబస్తీలో ఐద్వా మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఖాళీగా ఉన్న గ్యాస్ బండలకు పూలమాలతో ముస్తాబు చేసి కట్టెల పొయ్యి వెలిగించి వినూత్నమైన పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమానికి హాజరైన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ గారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు చుక్కల్లో చేరినాయని పేదలు, మధ్యతరగతి ప్రజలు ఈ ధరల వల్ల మంచి ఆహారాన్ని తీసుకోలేని పరిస్థితులలో దేశ పరిస్థితులు దాపురించాయని వెంటనే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు గతంలో ఎన్నికలకు ముందు 100 రూపాయలు తగ్గించి ఇప్పుడు మల్ల పాత ధరలకే గ్యాస్ను పెంచడం వలన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలు మహిళల పై కక్ష సాధించే విధంగా ఉందని అన్నారు గతంలో గ్యాస్ ధరలు పెంచినప్పటికీ గతంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉజ్వల యోజనలో ఇచ్చిన గ్యాస్ ధరల పెంపు జరగలేదని కానీ ఈసారి



కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉజ్వల వినియోగదారులను సైతం గ్యాస్ ధర పెంచిందని దీనివల్ల సమాజంలో అట్టడుగున ఉన్న పేదలు ఎస్సీ ఎస్టీ, బీసీలపై చాలా ప్రభావం చూపుతుందని పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడం వలన ప్రత్యక్షంగా నిత్యాస సరుకులు ధరలు పెరిగి మహిళలు చిన్నపిల్లలు పౌష్టికాహారం తీసుకోలేని పరిస్థితిలో అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు వెంటనే పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించకపోతే మహిళలందరూ ఏకమై కేంద్రంలోని నరేంద్ర మోడీ




ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అక్కడే మహాత్మునికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మురిగాడి స్వరూప ఐలి చంద్రకళ రాజబోయిన భాగ్య ఘనగాని భాగ్యమ్మ మొరిగాడి అనిత రుద్రవీణ స్వప్న అయిలీ కుదుదుల భాగ్యమ్మ చంద్రగిరి లత దుదుక ఉమారాణి లక్కాకుల లలిత మొరిగాడి రాజమ్మ కడవేరి లావణ్య బండ్రు లక్ష్మి రచ్చ వజ్రమ్మ మెరుగు లక్ష్మి ఎలగందుల దాసు ఎలగందుల పద్మ సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# బలహీన వర్గాల దీన జన బాంధవుడు జ్యోతిరావు పూలే...

**- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు**

**చౌటుప్పల్,ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల దీన జన బాంధవుడు. సమ సమాజ నిర్మాణ కృషివలుడు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా. శుక్రవారం సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనంలో. జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుపల్లి సీతారాములు విచ్చేసి మాట్లాడుతూ. జ్యోతిరావు పూలే గారి కాలంలో. తరతరాల అంధకారం. వరుణ విభజన. ఆనాటి సమాజంలోని ప్రజలను బ్రాహ్మణ .క్షత్రియ.వైశ్య. శూద్ర. వర్ణాలు



విభజించేవారు. శూద్రవర్ణాల వారికి చదువుకోనిచే వారు కాదు. ఈ నేపథ్యంలో శూద్రుల. అతిశూద్రుల విముక్తికి విద్యనే ఆయుధమని జ్యోతిరావు పూలే గుర్తించి. కుల వ్యవస్థ. అమాయకత్వం. పేదరిక నిర్మూలన. సమానత్వ సాధనకు విద్య వ్యాప్తి ద్వారా ఎంతగానో కృషి చేశారని అన్నారు. 170 సంవత్సరాల క్రితమే పూలే దంపతులు విద్య హక్కు గురించి ప్రచారం చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే గారు దళిత ఉద్ధరణ దళిత బాలికల .మహిళల విద్య. మహిళా విముక్తి. సామాజిక విప్లవం. పూలే దంపతుల ప్రత్యేకత లు. దళితుల కోసం పూలే దంపతులు సర్వస్వం త్యాగం చేశారు కాబట్టి మహాత్మాగా నామకరణం చేసుకొని మహాత్మ జ్యోతిరావు పూలే గా అవతరించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. నాయకులు భావనలపల్లి స్వామి, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల దాసు . బొడ్డు రాజు. సప్పిడి శ్రీనివాసరెడ్డి. తిగుళ్ల శ్రీను. బత్తుల రమేష్. యాదయ్య. బాబు. బోయ యాదయ్య. కలకుంట్ల శివ. తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేటి తరానికి ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**- సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్**

**తుర్కపల్లి,ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** శుక్రవారం రోజున మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా సిపిఎం తుర్కపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం ఆఫీసులో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు అణగారిన వర్గాల కోసం ఎనలేని సేవలు అందించిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం నేటి తరాలకు ఆదర్శమని అన్నారు సమాజంలో మహిళలు అణిచివేతకు గురై నిర్లక్ష్యమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో మహిళ కోసం నిలబడి వారి అభివృద్ధి కోసం విద్యా అవసరమని భావించి మహిళలకు విద్య బుద్ధులు




నేర్పించాలని దృఢ సంకల్పంతో సమాజాలంలో మూఢనమ్మకాలను విశ్వాసాలను పక్కనపెట్టి మహిళల చదువు కోసం ముందు నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేలు చేసిన సేవల ప్రతిఫలమే నేటి మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందు ఉండడానికి కారణమైందని అన్నారు అంతే కాకుండా సమాజంలో ఉన్న అసమానతలు కుల నిచ్చెన వ్యవస్థలను కూల్చేసి ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ లాంటి అణగారిన వర్గాల అభివృద్ధి కోసం సమాజంలో మార్పు రావాలని సామాజిక పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు సందర్భంగా కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం సిఐటియు మండల నాయకులు గడ్డమీది నరసింహ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తలారి మాతయ్య సిఐటియు నాయకులు బాచ్య నాయక్ కొమ్ము నాగేష్ కోట దాసు కొడపాక పాండయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాలు వెంటనే ఇవ్వాలి: సిపిఎం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలోని 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన వారికి ఇంటి పట్టాలు ఇచ్చి స్వాధీన పరచాలని సిపిఎం,జిల్లా కమిటి సభ్యులు యండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ విస్తృత సమావేశం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో అప్పటి ప్రభుత్వం నల్గొండ పట్టణం ఇల్లు లేని పేదల కోసం 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించింది. 2023 జూలైలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని పేదలందరూ దరఖాస్తు చేయగా విచారణ చేసి అర్హులను ఎంపిక చేసినది. వార్డుల వారీగా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో వీడియో రికార్డ్ చేస్తూ అర్హులందరినీ లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను గుర్తించింది.

కానీ వారికి ఇప్పటివరకు స్వాధీనపరచలేదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌలిక సదుపాయాలు అంతర్గత రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు కల్పించలేదని లబ్ధిదారుల తరఫున మేము అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించి పనులు పూర్తిచేసి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి



స్వాధీన పరచాలని కోరామని గుర్తు చేశారు.

2017లో నిర్మాణం అయినందున శిథిలావస్థకు చేరుతున్నవి అర్హత కలిగి ఇండ్లు లేక పేదలు అవస్థలు పడుతున్నారు. రోజువారి పనులు చేసుకునే నిరుపేదలు అయిన వీరు ఇంటి అద్దెలు కట్టలేక కుటుంబాలు గడుపుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర మౌలిక సదుపాయాల కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ మాయమాటలు చెప్పి లబ్ధిదారులను మభ్యపెట్టడం సరికాదని వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు

అంతకుముందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ అద్దంకి నరసింహ కోట్ల అశోక్ రెడ్డి ఊటుకూరు మధుసూదన్ రెడ్డి . డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు గంజి రాజేష్ ప్రశాంతి విశాలాక్షి విజయలక్ష్మి గంజి రాజేష్ ఇలియాస్ సుల్తాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రెండవ శనివారం, సోమవారాలు ప్రభుత్వ సెలవులు అయినప్పటికీ రాజీవ్ యువశక్తి పథకం కింద దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది..

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** ఈ నెల రెండవ శనివారం, సోమవారాలు ప్రభుత్వ సెలవు దినాలైనప్పటికీ రాజీవ్ యువశక్తి పథకం కింద దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలలో స్పష్టం చేశారు.

రాజీవ్ యువ శక్తి పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ,బి సి, మైనార్టీ ,ఈబీసీ యువత స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులను సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న చివరి తేదీగా నిర్ణయించిందని, అయితే రెండవ శనివారం, ఆదివారం, సోమవారం వరుసగా మూడు రోజులు ప్రభుత్వ సెలవు దినాలు వచ్చాయని ,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆదివారం మాత్రం




మినహాయించి రెండవ శనివారం,సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అందువల్ల ఈ రెండు రోజుల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.








## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విక్టోరియా మెమోరియల్ హోమ్ స్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర శ్రీనివాస్ సూపర్డెంట్ లక్ష్మీపార్వతి ప్రిన్సిపాల్ శివప్రసాద్ టీచర్స్ మాధురి నర్సింగ్ సీనియర్ ఉపాధ్యాయురాలు కళావతి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వదేశీ భూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ టి సురేందర్, ప్రముఖ వాస్తు నిపుణులు, డాక్టర్ గూడూరు హరినాథ్, వాక్ లీడర్ కృష్ణాది శేషు పెంటపాటి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికా సంరక్షణ మరియు బాలిక విద్య కోసం వారు చేసిన కృషిని కొనియాడారు.

## సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలలో ఇంజనీరింగ్ వర్క్ షాప్ అవగాహన

**సంగారెడ్డి,ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఎస్టేట్ 2k25 పేరు మీద నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎండి ఎస్పీ ఇంజనీరింగ్ అసోసియేషన్ టి ప్రశాంత్ మాట్లాడుతూ భవనాలకు మున్సిపల్ పర్మిషన్లు, ప్లానింగ్ ఎలా చేస్తారు వి వరించారు. అదేవిధంగా అర్బన్ ఏరియాలో, రూరల్ ఏరియాలలో విధి విధానాలను మరియు హైడ్రా గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.





మరో ముఖ్య అతిథి మరో ముఖ్య వక్త మనోజ్ మాట్లాడుతూ స్టార్ట్ అప్ కంపెనీ విధి విధానాలు తెలియజేశారు. వాటి వల్ల వచ్చే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు జి నర్సింహా, వైస్ ప్రిన్సిపాల్ వై రాఘవేందర్, సివిల్ ఇంజనీరింగ్ ఇన్చార్జ్ హెచ్ ఓ డి సునీత, డిపార్ట్మెంటల్ టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**తుర్కపల్లి,ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దేశ నాయక్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక సంస్కర్త



,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఆర్ ఐ లు జహంగీర్, రామారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్ పాయ్ శతజయంతి సందర్భంగా శివనేని గూడెంలో గాంచలో- బస్తి చలో

**చిట్యాల, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య):** చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఫస్ట్ వార్డ్ శివనేని గూడెంలో ఉండాల నరేష్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం అటల్ జీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గాంచలో –బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా స్థానిక మహాలింగేశ్వర ఆలయంలో పూజలు



నిర్వహించి ఆలయాన్ని పరిశుభ్రం చేయడం జరిగింది అనంతరం స్థానిక చెరువులో కంపచెట్లను తొలగించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం.అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బిజెపి జిల్లా నాయకులు పల్లె వెంకన్న చికలంమెట్ల అశోక్ జయారపు రామకృష్ణ బూత్ అధ్యక్షులు దామరోజు నాగరాజు కందాటి చంద్రారెడ్డి పాలకూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఎమ్మెల్సీ అమీర్అలీ ఖాన్‌నీ గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

నారాయణపురం,ఏప్రిల్11(వార్త వేదిక సూర్య):



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని హైదరాబాదులోని సియాసత్ ఉర్దూ దినపత్రిక కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కైసర్ మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం అమీర్ అలీ ఖాన్ తో కైసర్ మాట్లాడుతూ చట్టసభలలో మైనార్టీల పక్షాన తమ గొంతు గట్టిగా వినిపించి మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలి అని కోరడం జరిగింది. ఎమ్మెల్సీ ఎమ్మెల్యే అలీ ఖాన్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తుందని మైనారిటీల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని రాబోయే చట్ట సభలలో నా గొంతు వినిపించీ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మైనారిటీల సమస్యలను తీసుకెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

వలిగొండ,ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):

సమాజంలో అందరికీ చదువు, సమాన అవకాశాలు కావాలని చదువుతోనే అజ్ఞానం తొలగిపోతుందని జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే అని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి కార్యక్రమం బీసీ సంఘం మండలాధ్యక్షులు సాయిని యాదగిరి



అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే మహిళల చదువు కోసం తన ఇంటిని విద్యాలయంగా మార్చి తన భార్య సావిత్రిబాయి పూలేను మొదటి మహిళా గురువుగా తయారు చేసి విద్యా వ్యాప్తికై కృషి చేసిన మహోన్నతుడు జ్యోతిబా పూలే అని ఆయన కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటి సమాజం ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, వలిగొండ సింగిల్ బిండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, నాయకులు సిర్పంగి స్వామి, రాపోలు పవన్ కుమార్, శీలం స్వామి, పల్లెర్ల రామచందర్, నానాచర్ల రమేష్, బత్తిని రవీందర్, రాఘవేందర్, కందుల అంజయ్య, సలిగంజి బిక్షపతి, పోలేపాక శంకర్, రాగీరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బృందావన కాల్వ పనులకు తమ భూమి నుంచి తీయవద్దని ఎమ్మెల్యే వినతి

మోత్కూరు ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మండలం పాటిమాట్ల గ్రామంలో బృందావన్ కాలువ పనులకు అదే గ్రామానికి చెందిన రైతులు చల్ల లక్ష్మి స్వామి, భూముల నుంచి కాల్వ పనులు చేయడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారని .. తద్వారా తాము భూములు కోల్పోవలసి వస్తుందని.. తమ భూమి నుంచి కాల్వ పనులు చేయవద్దని శుక్రవారం నాడు మోత్కూరు కు వచ్చిన స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్. వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిందిగా తాహా శీల్దార్ ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామచంద్రయ్య

మోత్కూరు, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన శ్యామల నరేందర్ వంశరాజ్, వివాహం ఘట్కేసర్ ఎస్. ఎం. ఫంక్షన్ హాల్ లో జరిగుంది. ఈ వివాహ వేడుకకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ



ఇంచార్జి కడియం రామచంద్రయ్య హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, భీమిడి తిరుమల్ రెడ్డి, మోత్కూరు మండల బిజెపి అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, గుంటి సతీష్, ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ..

మోటకొండూరు/వార్తా వేధిక సూర్య: మోటకొండూరు మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వంగాల చంద్రమౌళి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చైత్రమాసం



ఉత్తర నక్షత్ర అయ్యప్ప స్వామి జన్మదిన నక్షత్రం సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమాన్ని పురోహితులు రామడుగు మణికంఠ శర్మ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు మర్మముల సదాశివుడు, బచ్చ శ్రీశైలం, దయ్యాల పాండు, జూలికపల్లి రాములు, మానేగల విక్రం, వంగపల్లి మహేందర్, సురపంగ శ్రీనివాస్, తండ మల్లేష్, వస్పరి శ్రీకాంత్, సింగిరెడ్డి నవీన్ రెడ్డి, ఎత్తిరి అజయ్, బొట్ల మణికంఠ, నాకిర్త మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం

బా.జ.పా.రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని

మోత్కూరు, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రాష్ట్రంలో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని భా.జ.పా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం నాడు భా.జ.పా మోత్కూరు సమావేశం స్థానిక ఆర్యవైశ్య భవనంలో భా.జ.పా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఇటీవల ప్రవేశపెట్టిన సన్న బియ్యం ఇచ్చే పథకంలో కేంద్ర ప్రభుత్వం నుండి 37.50 పైసలు చెల్లిస్తే మేమే ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుధని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రధాని నరేంద్ర నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని వాటిని ప్రజలు చేసుకోవాలని కోరారు. అభివృద్ధి పథకాలు, సగటున ఒక్కొక్క మనిషికి 5



కిలోల ఉచిత బియ్యం, కిసాన్ సమ్మన్ నిధి, ధాన్యం సేకరణ, సీసీ.రోడ్లు. విద్యుత్ దీపాలు, స్మశాన వాటికలు, ఉపాధి హామీ ఆయుస్మాన్ అంగన్వాడీలు , పట్టణ అభివృద్ధి తో పాటు అనేక సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థలలో ,అసెంబ్లీ ఎన్నికల్లో భా.జ.పా గెలుపే దిశగా ప్రతి కార్యకర్త గ్రామాలలో పట్టణాలలో ,ప్రజల మధ్యలో ఉండి ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా భా.జ.పా 45వ ఆవిర్భావ దినోత్సవం అని పురస్కరించుకొని భా.జ.పా జెండాను వెంకటేశ్వరరావు ఎగరవేశారు. భా.జ.పా చేరిక. మోత్కూరు మండలంలోని వివిధ గ్రామాల చెందిన..కొత్తకొండ ఉషారాణి, సుష్మ, సాయి చరణ్, బండ మహేందర్ రెడ్డి భా.జ.పా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో భా.జ.పా. లో చేరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి అసెంబ్లీ నియోజవర్గ కన్వీనర్ కాప రవి, కో.. కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, భా.జ.పా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, ఎడ్ల రాము, చేకూరి మల్లేశం, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, ఆరే శ్రీను జినుకల దశరథ, నిలిగొండ మత్స్య గిరి, బీసు మధు, అన్నెపు నారాయణ, వనం రేణుక, మరాఠీ విజయలక్ష్మి, ఏషబోయిన రమణ, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు మందులు సామేల్. పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ, జయంతి సందర్భంగా శుక్రవారం నాడు మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద మోత్కూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూలే జయంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహారాష్ట్రలో జన్మించినప్పటికి పేదల పక్షాన నిలబడి దేశానికి ఆదర్శంగా నిలిచిన నిలిచిననటువంటి నగ్మా జ్యోతిరావు పూలే అని సేవలను సామెల్ కొనియాడారు. జ్యోతిరావు పూలే తన రచనలు ద్వారా సమాజంలో సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం వ్రాసిన దానిలో ఆయన ప్రభావం ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రచనలో పూలే "ని గుర్తించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. 18వ శతాబ్దంలో ఆనాటి కుల వ్యవక్ష ,బాల్య వివాహాలు, అంటరానితనం , వింతంతుల వివాహం వంటి అనేక సామాజిక సమస్యలపై చైతన్యం కలిగించిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంఛార్జి తహశీల్దార్ ఉపేందర్, ఎం.పి.డి.వో. బాలాజీ, మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలి మల్లు, గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, మండల , అధ్యక్ష కార్యదర్శులు వంగాల సత్యనారాయణ, రాచకొండ,బాలరాజు గౌడ్ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి , డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, చేడే చంద్రయ్య, బొల్లు యాదగిరి, ఎడ్ల శ్రీను, కలిమెల నరసయ్య , శివార్ల శ్రీనివాస్ యాదవ్ , పోలినేని స్వామి రాయుడు, బయ్యని రాజు బద్దం నాగార్జున రెడ్డి,, ముద్దం జయశ్రీ, మర్రి ఆనందం, మోత్కూరు బ్రహ్మాచారి, బొడ్డుపల్లి మైసయ్య, సుధా గాని పాండు, బత్తిని సోమయ్య, పల్లపు సమ్మయ్య, కోమటి జనార్ధన్, పోచం సోమయ్య, మందుల సురేష్, కోమటి మత్స్యగిరి, బిక్షపతి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## తేర్యాల గ్రామంలో ఏఐటీయూసీ గోడపత్రాలు విడుదల

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలి

భవన నిర్మాణం కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొల్లూరి మల్లేష్



మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:

మోటకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని తేర్యాల గ్రామంలో దుర్గమ్మ గుడి వద్ద వాల్పోస్టర్లు గోడపత్రాలు విడుదల చేశారు. ఈ గోడ పత్రికలు విడుదల చేసిన అనంతరం భవన నిర్మాణం కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొల్లూరి మల్లేశ్, ఉపాధ్యక్షులు బోల్ల శ్రీనివాసు, సహాయ కార్యదర్శి బోట్ల జహంగీర్, మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణ రంగం చాలా కీలకమైందని నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996 సంవత్సరంలోనే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయడం జరిగింది అని అన్నారు. ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పని చేసే కార్మికులకు వేలిముద్ర పడక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వేలిముద్ర విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలని అన్నారు. మోటకొండూరులో 15వ తేదీన జరిగే మూడవ జిల్లా మహా సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేర్యాల గ్రామ అధ్యక్షులు నల్ల రఘు, మంత్రి శ్రీనివాస్, జటంగి ప్రహల్లాద, భాజా శ్రీను, మంత్రి గణేష, బుంగ యాదగిరి, వేముల శ్రీను, ఇంద్రాల ప్రహ్లాద, బొట్ల రాములు, మంత్రి సోములు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

- నివాళులర్పించిన కలెక్టర్, ఎమ్మెల్యే

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 11(వార్త వేదిక):

మహనీయులైన మహాత్మా జ్యోతిబాపూలే ఈ గడ్డపై పుట్టడం మన అందరి అదృష్టం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం భువనగిరి పట్టణంలోని జగదేవ్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలో ఎన్నో మార్పుల కోసం మహాత్మ జ్యోతిబాపూలే కారణమని అన్నారు. మహనీయులు ఏప్రిల్ 11,1827 వ సంవత్సరం జన్మించారని, వారు ఒక సామాజిక పరివర్తనగా తీసుకొని నాడు సాంఘిక దురాచారాలకు పోరాడి సామాజిక మార్పు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. పూలే అంటే అందరివాడు అంటూ కులాల భేదం లేకుండా సామాజిక న్యాయం అనే కోరుకున్నారు. కులాలకు అతీతంగా పనిచేయాలని అణగారిన వర్గాలను పైకి తీసుకొని రావాలనే దిశగా, ఆ కష్టానికి ఫలితమే ఈ దేశం ముందుకు పోతుందన్నారు. పేదవారు మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పాఠశాలల్లో,



హాస్టల్స్ లో ప్రతి విద్యార్థి కడుపు నిండా అన్నం తినాలనే సంకల్పంతో మెస్ చార్జీలు పెంచి సన్న బియ్యంతో రుచికరమైన అందించేందుకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. భువనగిరి పట్టణంలోని టౌన్ హాలుకు పూలే పేరు పెట్టుకుని వారి యొక్క ఆశయాలను విద్యార్థులు, ప్రతి ఒకరు స్ఫూర్తిగా తీసుకొని ఒక స్టడీ సర్కిల్ గా విద్యార్థులు ఉపయోగించుకొని జీవితంలో ఎదగాలన్నారు.

జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఈరోజు మహాత్మా జ్యోతిబాపూలే మహనీయుల జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషం అని అన్నారు. పేద వారి సమస్య పరిష్కరించాలన్నదే ఈ జయంతి యొక్క ఉద్దేశమని అన్నారు. ఏప్రిల్ మాసం మొత్తం మహనీయుల జయంతి ఉత్సవాలు ఉన్నందున్న ఒక పండుగ వాతావరణంలో నిర్వహించు కుంటున్నామని, సమ సమాజానికి నిర్మాణం చేయాలని, అట్టడుగున వర్గాల వారిని



అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పేదలకు అతీతంగా కులాల భేదం లేకుండా ప్రతి బీద కుటుంబం కడుపునిండా అన్నం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ప్రతి ఇంట్లో పిల్లలు మంచిగా చదువుకొని జీవితంలో బీద స్తితి పోవాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే అని, కులాల అంతరాలు పోవాలంటే చదివే చిరునామా అని దానికి విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాక్షిక అనాధ పిల్లలకి బాలసదన్ భవనం

- శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

- హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 11(వార్త వేదిక):

అనాధ, పాక్షిక అనాధ పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని దానికి అనుకూలంగా బాలసదన భవనం నిర్మించుకుంటున్నామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి బై పాస్ రోడ్ సింగన్నగూడెం ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సముదాయం పక్కన దాదాపు 1 కోటి 34 లక్షల అంచనాతో బాలసదనం భవనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి తో కలిసి



శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని, నిర్మాణ పనులు 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి 6 నుండి 18 సంవత్సరాల లోపు వయసు అనాధ, పాక్షిక పిల్లలకు ఉపయోగపడేలా భవనం అందంగా తీర్చిదిద్దాలని, త్వరతగతిన పనులు పూర్తి చేసి అందించాలన్నారు.

కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం ఏ సి డి పి ఓ రమ, బీ ఆర్ బీ కో-ఆర్డినేటర్ అనంతలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com